## అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కమిటీ ఎన్నిక

వెంకటాపూర్, నవంబర్ 13 : మండలంలోని నర్సాపూర్‌లో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కలువాల సంతోష్, ఉపాధ్యక్షులుగా చిలువేరు రాజేందర్, కళ్లెపు రాజేశ్, ప్రధాన కార్యదర్శిగా రామంచ శ్రీకాంత్, కార్యదర్శిగా రాజేందర్, కోశాధికారిగా మైస సుమన్, ప్రచార కార్యదర్శిగా కే ప్రశాంత్, దొడ్డి అశోక్, సమన్వయకర్తలు, ముఖ్య సలహాదారులు, సభ్యులను ఎన్నుకున్నారు.




భద్రాద్రి జిల్లా బూర్గంపహాడ్ మండలం లక్ష్మీపురంలో జరిగిన పినపాక, భద్రాచలం నియోజకవర్గాల ప్రజా ఆశీర్వాద సభలో ప్రసంగిస్తున్న సీఎం కేసీఆర్, చిత్రంలో ఆ రెండు నియోజకవర్గాల బీఆర్ఎస్ అభ్యర్థులు రేగా కాంతారావు, తెల్లం వెంకట్రావు

# కాంగ్రెసోళ్లవి కారుకూతలు

- 'ధరణి'ని బంగాళాఖాతంలో కలుపుతామంటూ మాట్లాడుతున్నరు..
- ఓటు ద్వారా బుద్ధి చెప్పి.. వారినే సముద్రంలో కలపాలి
- పినపాక, భద్రాచలం నియోజకవర్గాలకూ 'దళితబంధు'
- భద్రాచలంలో గోదావరి కరకట్టకు రూ.వెయ్యి కోట్లు ఇచ్చాం
- పినపాక, భద్రాచలం ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్

భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 13 (నమస్తే తెలంగాణ): 'ధరణి'ని బంగాళాఖాతంలో కలుపుతామంటూ కాంగ్రెసోళ్లు కారు కూతలు కూస్తున్నారని సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విమర్శించారు. ప్రజలు బీఆర్ఎస్‌ను గెలిపించి వారినే బంగాళాఖాతంలో కలపాలని పిలుపునిచ్చారు. ధరణి వల్లనే భూములపై రైతులకు సర్వ హక్కులూ వచ్చాయని గుర్తుచేశారు. పినపాక, భద్రాచలం నియోజకవర్గాల్లో ప్రతి కుటుంబానికీ దళితబంధు పథకాన్ని వర్తింపజేస్తామని పేర్కొన్నారు. తమ నియోజకవర్గానికి ఈ పథకం కావాలంటూ ప్రభుత్వ విప్, పినపాక అభ్యర్థి అయిన రేగా కాంతారావు కోరారని, ఆయన కోరిన విధంగానే ఈ రెండు నియోజకవర్గాల్లో పూర్తి స్థాయిలో ఈ పథకాన్ని అమలు చేస్తామని అన్నారు. ఇదీగాక భద్రాచలానికి వరద ముంపు రాకుండా రూ.1,000 కోట్లతో నిధులతో నిర్మించే కరకట్టకు తానే శంకుస్థాపన చేస్తానని చెప్పారు. ఈ నియోజకవర్గాల్లో రెండు రోజులు ఉండి ఇక్కడి ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు వస్తూపోతూ ఉంటాయి కాబట్టి ఆయా పార్టీల విధానాలను, వాటి అభ్యర్థుల గుణగణాలను చూసి ఓటు వేయాలని సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం లక్ష్మీపురంలో సోమవారం నిర్వహించిన సీఎం ప్రజా ఆశీర్వాద సభలో ఆయన ప్రసంగించారు. 2014 ముందు రైతులు కరంటు కష్టాలతో చాలా ఇబ్బందులు పడ్డారని, కరెంటు ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలిసేది కాదని అన్నారు. ఆ ఇబ్బందులు పడలేక ఎంతోమంది రైతులు వ్యవసాయాన్ని మానుకున్నారని గుర్తుచేశారు. అలాంటి సమయంలో తెలంగాణ రావడంతో మన రైతులకు నిరంతర విద్యుత్ అందిస్తూ వస్తున్నామని, పంటల సాగుకు ఇబ్బందులు లేకుండా రైతుబంధును అందిస్తున్నామని గుర్తుచేశారు. రైతుబంధు లాంటి పథకం దేశంలో మరెక్కడా లేదని అన్నారు. ఇప్పుడు రూ.పది వేలు ఇస్తున్న రైతుబంధు సాయాన్ని మళ్లీ గెలిచాక రూ.16 వేలకు పెంచుతామని అన్నారు. పినపాక నియోజకవర్గంలోనే సీతారామ ప్రాజెక్టు, సీతమ్మ బరాజ్ నిర్మాణాలు జరుగుతున్నాయని, వచ్చే ఏడాది నాటికి ఉమ్మడి జిల్లాకు పుష్కలంగా సాగునీరు అందుతుందని అన్నారు. గతంలో ఎప్పుడూ మన్యం మంచం పట్టిందనే వార్తలు చూసేవాళ్లమని సీఎం కేసీఆర్ గుర్తుచేశారు. తెలంగాణ సిద్ధించాక ఆ పరిస్థితి లేదని స్పష్టం చేశారు. పైగా ఆరోగ్య తెలంగాణ వైపు అడుగులు వేస్తున్నామని అన్నారు. ఇక్కడ నుంచే గోదావరి నీటిని మిషన్ భగీరథ ద్వారా ప్రతీ ఇంటికి సరఫరా చేస్తున్నామని అన్నారు.

### పోడు భూములకు పట్టాలిచ్చిన చరిత్ర బీఆర్ఎస్‌ది..

పోడుభూములకు పట్టాలిచ్చిన చరిత్ర బీఆర్ఎస్‌దేనని అన్నారు. పినపాక నియోజకవర్గంలో 57 వేల ఎకరాలపై 16 వేల మందికి హక్కులు కల్పించామని, రైతుబంధు అందిస్తున్నామని వివరించారు. ఇంకా ఎవరైనా అర్హులుంటే వారికీ పట్టాలు అందిస్తామని అన్నారు. కారుగుర్తుకు ఓటు వేసి ఈ రెండు నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.



రామలింగేశ్వరుడికి పూజలు చేస్తున్న భక్తులు

## రామప్పను సందర్శించిన ఎన్నికల పర్యవేక్షకులు

వెంకటాపూర్, నవంబర్ 13 : రామప్ప దేవాలయానికి ఆది, సోమవారాలు భక్తులు, విద్యార్థులు, పర్యాటకులు, అధికారులు, విదేశీయులు భారీగా తరలివచ్చారు. సందర్శించారు. మధ్యప్రదేశ్ బీఎస్ఎఫ్ డీఐజీ కమలేశ్ యాదవ్, డాక్టర్ కందకట్ల మనోహర్ మాజీ నిమ్స్ డైరెక్టర్లు వేరువేరుగా సందర్శించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు హరీశ్‌శర్మ, ఉమాశంకర్ స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ విశిష్టతను టూరిజం గైడ్ ద్వారా తెలుసుకొని మాట్లాడుతూ రామప్ప శిల్పకళ అద్భుతంగా ఉందన్నారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించారు. వారి వెంట పోలీస్, టూరిజం, దేవాదాయ, పురావస్తు శాఖల సిబ్బంది ఉన్నారు.

### అమేజింగ్ టెంపుల్ రామప్ప

రామప టెంపుల్ అమేజింగ్ ఉందని అని ఆస్ట్రేలియాకు చెందిన ప్రొఫెసర్ మిలిందా ట్రెస్‌దల్, అమెరికాకు చెందిన టీనా, సుఖర్ అన్నారు. సోమవారం ఇండియా టూరిజం గైడ్స్ మధు, కరుణానిధితో కలిసి సందర్శించారు. ఆలయ చరిత్ర, ప్రాముఖ్యతను గైడ్స్ ద్వారా తెలుసుకున్నారు. అనంతరం రామప్ప శిల్పాలు బ్యూటిఫుల్‌గా ఉన్నాయని, ఇక్కడి శిల్పకళను ఎలాంటి టెక్నాలజీ లేని 800 సంవత్సరాల కింద అద్భుతంగా చెక్కడాన్ని నమ్మలేకపోతున్నామన్నారు. రామప్పను చూశాక వెళ్లాలంటే మనసు రావడం లేదని అన్నారు. ప్రతి శిల్పం ప్రాముఖ్యతను తెలుసుకొని వాటి ఫొటోలు తీసుకొన్నారు.

## చికిత్స పొందుతూ యువకుడి మృతి

మహదేవపూర్, నవంబర్ 13 : మండల కేంద్రానికి చెందిన కొత్తవడ్ల శివానందాచారి వరంగల్ ఎంజీఎంలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. మండల కేంద్రం సమీపంలోని అటవీ ప్రాంతంలో కొందరు వ్యక్తులు శివపై దాడికి పాల్పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. ప్రభుత్వ దవాఖానలో ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఎంజీఎంకు తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## 'పుట్ట'తోనే యువతకు భరోసా

మంథని, నవంబర్ 13: పుట్ట మధూకర్ గెలుపే మాలాంటి యువత భవిష్యత్తుకు భరోసా అని మహాముత్తారం మండలానికి పలువురు విద్యార్థులు అన్నారు. పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకున్న మహాముత్తారం మండలానికి చెందిన పలువురు విద్యార్థులు దీపావళి పండుగ రోజు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మధూకర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థులతో పుట్ట అల్పాహారం చేస్తూ వారి చదువుల స్థితిగతులు, ఏ లక్ష్యంతో ముందుకెళ్తున్నారంటూ ఆప్యాయంగా మాట్లాడారు. ఉన్నత లక్ష్యాలతో ముందుకెళ్తూ ఉన్న ఊరుకు.. కన్న తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలని, ఉన్నత చదువులకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా నన్ను సంప్రదిస్తే సాయం చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మహాముత్తారం మండలానికి చెందిన విద్యార్థులు మాట్లాడుతూ.. పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల్లోని విద్యార్థులకు ఉచితంగా మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని నిర్వహించారన్నారు. నిరుపేద కుటుంబాలకు చెందిన తామంతా ఉదయం వస్తే సాయంత్రం వరకు ఇంటికి వెళ్లేవాళ్లం కాదని..అర్ధాకలితోనే చదువుకునే వాళ్లమని వాపోయారు. ఆకలితో చదువు కూడా అర్థం కానీ పరిస్థితుల్లో మా కోసం గొప్పగా ఆలోచించిన వ్యక్తి పుట్ట మధూకర్ అని కొనియాడారు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

KUDA PLOTS



★KUDA, GWMC అప్రూవ్డ్ రెసిడెన్షియల్ ప్లాట్స్ చింతగట్టు క్యాంప్ దగ్గర తక్కువ ధరలలో అమ్మబడును. వివరములకు సంగీత. సెల్: 9866943026.
NTW-899

HMDA అప్రూవ్డ్ ప్లాటు

★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.
NT-320354

WANTED

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

వెంటనే కావలెను

★హోమ్ కేర్ ప్రోడక్ట్ (Home Care Products) మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ యువకులు కావలెను. సంప్రదించండి సెల్: 8341679680.
NTW-315346

కావలెను

★మన పట్టణంలో కొత్తగా స్థాపించిన బ్రాంచ్ నందు పని చేయుటకు ఇంటర్, డిగ్రీ, బి.టెక్, PG చదివిన అభ్యర్థులు కావలెను. వర్క్ ఫ్రం హోం కలదు. సెల్: 7993700904, 9849610732, 9182915586.
NTW-315291

KONICA MINOLTA
SVS 12 YEARS
AUTHORIZED DEALER FOR KONICA MINOLTA
SPECIAL PRICE'S ON 45PP,55PPM,65PPM MONO MACHINES



WISH YOU A VERY HAPPY DIWALI.
PURCHASE ANY 45PPM TO 65PPM MACHINES & GET A SPECIAL GIFT BOX
7658941464, 6281676611
SVS TECHNOLOGIES
UMAKANTH COMMERCIAL COMPLEX,2ND FLOOR, OPP BHANDAN BANK, EAST MARREDPALLY
WWW.SVSTECHNOLOGIES.NET

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565